# ఖమ్మంలో కదం తొక్కిన జిల్లా ఉద్యోగులు



5 లో

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శనివారం | 26 | ఏప్రిల్, 2025 | పేజీలు 5



# భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన

## వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

### మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శనివారం వైరా మండల కేంద్రంలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 పై అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై



ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ జి. నరసింహా రావులి భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల తహసీల్దార్ కే.వి. శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ సరస్వతి, వ్యవసాయ శాఖ అధికారిణి కరుణ శ్రీ, మునిసిపల్ కమీషనర్ వేణు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నయా ఫాసిస్టు విధానాలపై పోరాటం

- బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే విద్యార్థి నేతలపై వేటు
- ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వీపీ సాను
- జనం కోసం ప్రాణమిచ్చేవాడే నిజమైన హీరో
- సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి
- ఖమ్మంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు

3 లో



# సురక్ష హాస్పిటల్‌ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతిభాయ్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శుక్రవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి సాధారణ తనిఖీలలో భాగంగా డీప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ. డాక్టర్ సైదులు, పిఓ డాక్టర్ వెంకట రమణతో కలసి సురక్ష ఆసుపత్రి ని సందర్శించి తనిఖీలు చేశారు. ముందుగా ఓ.పి., ఐ.పి. రిజిసర్లు చెక్ చేసి ఫీజులు ఎంత వసూలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు అనంతరం అపరేషన్ థియేటర్, వార్డులను పరిశీలించారు. రోగులకు అందించిన సేవలను అడిగి తెలుసుకొన్నారు. ఆసుపత్రి కి అన్ని అనుమతులను పరిశీలించి స్టాఫ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆఫీస్‌కు తెలియచేయాలని ఆదేశించారు జిల్లాలో అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ లేకుండా నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరల వస్తానని అప్పటివరకు అన్ని విభాగాలు, రిజిస్టర్లు, ల్యాబ్, పద్దతి ప్రకారం ఉంచాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని చెప్పారు.అన్ని వివరాలతో నోటీసు పంపుతామని రెండు రోజులలో వివరణ ఇచ్చి సరిచేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, రామకృష్ణ సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# రెవెన్యూమంత్రి పేరిట వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

## అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు

### మంత్రి పొంగులేటి హెచ్చరిక



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోస గిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీ సులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి (వయస్సు 34), మచ్చ సురేష్ (వయస్సు 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాస ముంటున్నారు. వీరు మంత్రిగారి పిఎలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుండి తన పిఎలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 / 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు

### ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 27న నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షల కేంద్రాల సమీపంలో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లకు 200 మీటర్ల రేడియస్‌లో సెక్షన్ 163 బి.ఎన్. ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 27న ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### ఎస్ ఐ కూచిపూడి జగదీష్, తహసిల్దార్ సుధీర్



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి :** ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్, తహసిల్దార్ సుధీర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రమణా తండా ఆకే రు సమీపంలో నిల్వజేసిన 50 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేరు హైదర్ సాయి పేట, ముజాయితిపురం, పిండిప్రోలు తిరుమలాయపాలెం ఆకేరు పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

# అత్యంత వైభవంగా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** మండలం లోని బైరవునిపల్లి లో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ గంగమ్మ తల్లి, పోతురాజుల విగ్రహా ప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు నడుమ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రిచరణ తో గ్రామంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థల దాత చలపతిరావు దంపతుల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, డీసీసీబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం, మేకల మల్లిబాబు యాదవ్, బీ.మల్సూర్, మాజీ సర్పంచ్లు కనకబండి సీతారాములు, మాజీ ఎంపీటీసీ నూక నాగయ్య, మల్లెబోయిన ఉపేందర్, తెల్లగొర్ల లింగస్వామి, కనకబండి రమేష్, బాలిన నారాయణ, బొల్లం సత్యనారాయణ, మల్లేబోయిన శ్రీనివాసరావు, కనకనాగరాజు, కృష్ణంరాజు, నూక వెంకటేశ్వరరావు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన వీరన్నస్వామి జాతర





**నేలకొండపల్లి, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** మండలం లోని మోటాపురం గ్రామంలో మూడు రోజుల పాటు జరిగే శ్రీ వీరన్న స్వామి జాతర శు క్రవారం ఘనంగా ప్రారంభించారు. తొలుత వీరన్న స్వామి విగ్రహం ను గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. 25, 26, 27 తేదిలలో వీరన్న స్వామి జాతర ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కమిటీ ఏర్పాట్లు చేసింది. తొలి రోజు దేవాలయం లో వద్దకు వీరన్న స్వామి విగ్రహం ను ఊరేగింపు చేయటం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి పాల్గొని పూజలు చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. ఆలయ కమిటీ చైర్మన్ చావా కోటయ్య, ఏలూరి శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు, చావా కిరణ్కుమార్, బెల్లం పుల్లయ్య, బీ.వెంకటేశ్వర్లు, బెల్లం వాసు, భాగం మురళీ, ఇంటూరి లిఅశోక్, కృష్ణమూర్తి, చావా హరి, అప్పారావు, సంబూరి నారాయణ. పెద్దినేని నాగేశ్వరరావు, మందుల లక్ష్మయ్య, చావా ప్రవీణ్, బాగం హనుమంతరావు, ప్రభాకర్, రామారావు, వీరశేఖర్రావు తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### మిల్లును పరిశీలించిన ఖమ్మం సీపీ సునీల్ దత్



**నేలకొండపల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ సూచించారు. శు క్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ను సందర్శించారు. రైతుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజేశ్వరపురం లోని అరుణాచల రైస్ మిల్లు ను సందర్శించారు. ధాన్యం కొనుగోలు, రవాణా, కాంటాలు, బిల్లులు తదితర అంశాల గురించి రైతులతో మాట్లాడారు...రైతులు పలు విషయాలను సీపీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మిల్లర్లు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి మిల్లులకు చేరే వరకు కొనసాగుతున్న ప్రక్రియ లో ఎలాంటి సమస్యలు తలెతకుండా పశాంతంగా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

# భారత్ సుమిత్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ లో గల నోవాటెల్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ భారత్ సుమిత్ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎంపీ శ్రీరామ సహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 100దేశాలకు పైగా ప్రతినిధులు పాల్గొనడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన ఎలా జరుగుతుంది అనే అంశంపై క్షేత్రస్థాయిలో అవగాహన, లింగ సమానత్వం,మహిళా హక్కుల పై చర్చ, సమాచార వాస్తవాలు, అపోహల పై చర్చ, యువత రాజకీయాల్లో వారి పాత్ర, కొత్త ప్రపంచ కూటముల దిశగా, ముఖ్య ఆలోచనలు వాటిపై సమావేశాలు జరిగాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాల్గొటం అనేక విషయాలపై సమీక్ష సమావేశాలు జరగటం అభినందనీయమన్నారు.





# 'స్ఫూర్తి' సేవలు ప్రశంసనీయం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** విద్యారంగంలో 'స్ఫూర్తి ఫౌండేషన్' అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లాలోని కామేపల్లికి చెందిన పేద విద్యార్థి తేజవత్ శ్రీనివాస్, కాన్పూర్ ఐఐటి లో విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందగా, ఆర్థిక పరిస్థితి కారణంగా ఆ కోర్సు చదివే అవకాశం లేకుండా పోవడంతో, అతని తల్లిదండ్రులు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కృతి కార్యక్రమానికి వెళ్లి అధికారులకు తన ఆవేదన తెలిపారు. ఆవేదన విన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సదరు విద్యార్థికి ఆర్థిక సాయం విషయమై జిల్లా విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్‌కు బాధ్యతను అప్పగించారు. విద్యాశాఖ సీఎంఓ సూచన మేరకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు సదరు విద్యార్థికి ఐఐటి చదువు పూర్తయ్యేంతవరకు అయ్యే మొత్తం ఖర్చును భరిస్తామని ముందుకు వచ్చారు. దీంతో స్ఫూర్తి ఫౌండేషన్ అధికార ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ తరఫున తొలివిడతగా రూ.50వేల చెక్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ చైర్మన్ శ్రీవ్యాల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణకు అందిస్తున్న సహకారాన్ని, సేవలను లబ్ధి పొందిన విద్యార్థుల వివరాలను ఇతర సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వపరంగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నిరుపేద విద్యార్థికి సకాలంలో సాయం అందేలా కృషిచేసిన విద్యాంజలి జిల్లా నోడల్ అధికారి అయిన జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీఎమ్ఓ) యలగందుల రాజశేఖర్‌ను అభినందించారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, బైర్ల వెంకటేశ్వర్లు, శిరసాని ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**నిరుపేద విద్యార్థి తల్లిదండ్రులకు ఉన్నత విద్యాభ్యాసం కోసం చెక్ అందిస్తున్న జిల్లా కలెక్టర్**

## నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన ముస్లింలు

**సత్తుపల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యటకులపై ఉగ్రవాదుల మరణకాండను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం జామే మసీద్ అధ్యక్షులు ఎస్ కె రసూల్, సెక్రటరీ మహమ్మద్ కమల్ పాషా ఆధ్వర్యంలో ముస్లింలు మసీదు ఎదురుగా నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి,హింసకు తావు లేదని, జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని మరల ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. దేశంలోని ఉగ్రవాదాన్ని తుది ముట్టించటానికి, మన దేశాన్ని కాపాడుకోవడానికి ఎవరూ వెనకాడరని, ఇస్లాంలో హత్యలకు స్థానం లేదని తెలియజేశారు. ఈ మరణకాండలో పాల్గొన్న దోషులకు ఏ మతస్థులైన కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ,మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో అన్ని మసీదు కమిటీ సభ్యులు మరియు ఎండి రియాజుద్దీన్,ఎస్ కే వాహిద్,యూసుఫ్,ఖలీల్, సలీం, వయాజలీ, అయుపాషా, షౌకత్, బుడెన్,ఆవిద్,మౌలానా, ముబారక్, జానీ పాల్గొన్నారు.



# నయా ఫాసిస్టు విధానాలపై పోరాటం





**బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే విద్యార్థి నేతలపై వేటు**

**హిందూ..హిందుస్థానీ అంటూ పాఠ్యపుస్తకాలలో మార్పు**

**ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వీపీ సాను**

**జనం కోసం ప్రాణమిచ్చేవాడే నిజమైన హీరో**

**సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి**

**ఖమ్మంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు**

**ఖమ్మం నగర వీధుల్లో ర్యాలీగా కదం తొక్కిన విద్యార్థులు**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను తెలిపారు. హిందూ హిందుస్తానీ అంటూ కేంద్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో మార్పులు తీసుకొస్తుందని అన్నారు. బీజేపీ, మోడీకి వ్యతిరేకంగా మాట్లాడిన విద్యార్థి నేతలను విద్యాలయాల నుంచి సస్పెన్షన్ చేస్తుందన్నారు. వేలాది మంది కోసం పోరాడేవాడే నిజమైన హీరో అని సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి అన్నారు. ఖమ్మంలో మూడు రోజులపాటు కొనసాగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్. మూర్తి అధ్యక్షతన శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీనికి ముందు కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వీపీ సాను మాట్లాడారు. కాశ్మీర్లో పర్యాటకులపై దాడికి భద్రత వైఫల్యమే కారణమని పేర్కొన్నారు. పార్లమెంటు మొదలు పుల్వామా వరకు అనేక చోట్ల ఉగ్రదాడులు జరుగుతున్నాయని, ప్రధానిగా మోడీ, హోం మినిస్టర్‌గా అమిత్ షాకు కొనసాగే అర్హత లేదన్నారు. పెహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చారంటే ఇది పూర్తిగా భద్రత వైఫల్యమేనన్నారు. నరేంద్ర మోడీ, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడారని యూనివర్సిటీ విద్యార్థి నేతలపై వేటు వేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ హెచ్ సీయూ భూముల కాజేస్తున్నారన్నారు. విద్యార్థి సమస్యలపై ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలపై దేశద్రోహం కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. టీఐఎస్ఎస్ రీసెర్చ్ స్కాలర్ రాందాస్ పై రెండేళ్లు వేటు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. నయా ఉదారవాద విధానాలు పెట్రేగుతున్నాయని చెప్పారు. కశ్మీరీ ప్రజలపై ఆర్ఎస్ఎస్, హిందుత్వ మతోన్మాద శక్తులు దాడి చేస్తున్నాయన్నారు. ఫాసిస్టు, మతోన్మాద విధానాలను రూపుమాపాలని కోరారు.

### పోరాటాలకు ఏకైక మార్గం చైతన్యం :

### మాదాల రవి

పోరాటాలకు చైతన్యం ఏకైక మార్గమని సినీ నటుడు, నిర్మాత డాక్టర్ మాదాల రవి అన్నారు. అభ్యుదయ శక్తులు ఐక్యం కావాలని, వామపక్షాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పోరాటాల ఖిల్లా ఖమ్మం జిల్లాకు రెడ్ సెల్యూట్ అంటూ ఉపన్యాసాన్ని ప్రారంభించారు. చదువు ఎందుకు? చదువు ఎందుకు?? చదువు ఎందుకురా..??? నలుగురిలో దీపమై నిలిచేందుకురా..! అంటూ ఉర్రూతలూగించారు. వేలాది మంది కోసం ప్రాణమిచ్చే వాడు నిజమైన హీరో.. దాస్య శృంఖలాల నుంచి దేశానికి విముక్తి కల్పించిన భగత్ సింగ్, ప్రపంచ విప్లవాన్ని ముందుకు నడిపిన చే గువారా... బడుగు జీవుల కోసం పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజమైన హీరోలని వ్యాఖ్యానించారు. ఒక్క రూపాయి కూడా పంచకుండా ఎంపీ, ఎమ్మెల్యేలు ఎప్పుడు ఎన్నికవుతారో ఆరోజే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టని పేర్కొన్నారు. కళ కళ కోసం కాదు... కాసుల కోసం కాదు.. సమాజ చైతన్యం కోసమని 'ఎర్రమల్లెలు' పూయించిన మాదాల రంగారావు ప్రజానాట్యమండలి నుంచి వచ్చిన వారేనని చెప్పేందుకు గర్వపడుతున్నానని అన్నారు. ప్రజా కళాకారుడు సమాజానికి పట్టిన జబ్బును వదలగొట్టాలి అని పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో గరికపాటి రామ్మోహన్ రావు నిర్మించిన పుట్టిల్లు సినిమా ఈ కోవలోనిది అని చెప్పారు. భగత్ సింగ్ లాంటి మహోన్నత వ్యక్తులు ఇంట్లో పుట్టొద్దనే... సమాజ ధోరణిలో ఎస్ఎఫ్ఐ మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. శ్రమజీవుల రక్తం నుంచి ఎర్ర జెండా పుట్టింది... ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని స్పష్టం చేశారు. ఏ వ్యవస్థ మారాలన్నా సాంస్కృతిక విప్లవం రావాలని పిలుపునిచ్చారు.

### ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి: టి. నాగరాజు

విద్యా రంగంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు అన్నారు. విశ్వవిద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేయాలని, రాష్ట్రంలో 1800 పాఠశాలలు ఏకో ఉపాధ్యాయులతో కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 4 వేల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆరేళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ చేయాలన్నారు. రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు కాకుండా అడ్డుకోవాలన్నారు. కొత్త నిర్ణయాలతో పోరాటాలకు వెళ్లాలని ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ ఐవీ రమణారావు, రిసెప్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు రవిమారుత్ సూచించారు. అధ్యయనం కొరవడితే తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతుందని హెచ్చరించారు. అధ్యయనం లేకుంటే సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టలేమని అన్నారు. ఈ బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్, విద్యావేత్తలు మువ్వా శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఎఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, తుడుం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం వీధుల్లో కదంతొక్కుతూ ర్యాలీ.. ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఖమ్మం నగర వీధుల్లో విద్యార్థులు కదం తొక్కుతూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్ మీదుగా మహాసభల ప్రాంగణం భక్త రామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. నినాదాలు చేస్తూ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జెండాలు, భగత్ సింగ్, చే గువారా ప్లకార్డులు, కోలాటం, డప్పు నృత్యాలు, కోయ కళాకారుల రేల నృత్యాలతో ఆద్యంతం ఆకట్టుకునేలా ప్రదర్శన సాగింది. బహిరంగ సభ అనంతరం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు భోజనాలు వడ్డించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి జెండా ఆవిష్కరించటంతో మహాసభలు ప్రారంభమయ్యాయి. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

# ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

### మండల వ్యవసాయశాఖ అధికారి రామడుగు వాణి

**కూసుమంచి, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని గైగొల్లపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, భూసార పరీక్షను నిర్వహించి విశ్లేషణ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ భూసార పరీక్షలను ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా చేయించుకోవాలని ఈ విధంగా చేయించుకోవడం వల్ల మన భూమిలో పోషక విలువలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని దానినిబట్టి అదనంగా ఏ మోతాదులో పోషకాలనుఅందించాలి,ఎరువులను ఎంత మేర వాడాలి అన్నది తెలుస్తుందని వివరించారు. డిజిటల్ గ్రీన్ సంస్థ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహించబడతాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని భూసార పరీక్ష యొక్క విశ్లేషణ పత్రాన్ని 15 నిమిషాల్లో రైతుకు అందజేస్తామని డిజిటల్ గ్రీన్ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ జ్యోతి తెలిపారు. అనంతరం డిజిటల్ గ్రీన్లీడ్ కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ ఈ భూసార పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయిరాం రైతులు పాల్గొన్నారు.






## ప్రతిఒక్కరూ యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించాలి

### ఉజ్జీవ మహాసభలలో విజయ్ కుమార్



**తల్లాడ, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** ప్రేమ, కరుణ, దయ, త్యాగం, సేవ, పాప క్షమాపణలకు ప్రతిరూపమే యేసు అని బ్రదర్ విజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలో గల కుర్నవల్లి గ్రామంలోని మహా ఘనుడు ప్రార్ధన మందిర ఆవరణంలో మహాగణుడు అపోస్తులిక్ మినిస్ట్రీస్ ద్వారా యేసుక్రీస్తు సువార్త ఉజ్జీవ మహాసభలను జీసస్ పాస్టర్ ఫెలోషిప్, యూనిటీ పాస్టర్ సహకారంతో నిర్వహిస్తున్న ఉజ్జీవ మహాసభల చివరి రోజు కంచికచర్ల ప్రాంతం నుండి హార్మోన్ మినిస్ట్రీస్ ద్వారా బ్రదర్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సువార్తను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన ఉపదేశిస్తూ విశ్వ మానవ పాపాలను తన పరిశుద్ధ రక్తంతో కడిగి వేసి పాప క్షమాపణ కలిగించేందుకు వచ్చిన మహానీయుడు యేసయ్య అని తెలియజేశారు.మానవ రూపంలో పుట్టి,దాసుని స్వరూపాన్ని ధరించి,తనను తానే రిక్తునిగా చేసుకొన తలచి ఈ లోకానికి వచ్చిన దైవ కుమారుడే యేసు అని,లోక రక్షకుడైన యేసు మార్గాన్ని అందరూ అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహా ఘనుడు ప్రార్ధన మందిర పాస్టర్ ఏసురత్నం,కన్వీనర్ కే కృపానందం, చుట్టుపక్కల గ్రామాలలోని ప్రార్ధన మందిరం పాస్టర్లు,సంఘస్తులు కుటుంబరావు, మౌనిక,రవి, వసంతరావు,విగ్నేశ్వర్ రెడ్డి, ప్రకాష్, రమణ, వెంకటేశ్వర్లు, దైవ సేవకులు పాల్గొన్నారు.



## కాశ్మీర్లో పర్యటకులపై దాడి అమానుషం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి

**కూసుమంచి, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి) :** కాశ్మీర్ పహాల్గం లో పోలీస్ మిలటరీ తరహాలో వచ్చి విచక్షరహితంగా పర్యటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ పేరేపితం లస్కరితో హిబా ఉగ్రవాదులను అంతమొందించాలని కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల .పవన్ రెడ్డి అన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు గాయపడిన పౌరులకు 25 లక్షల నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని వారు అన్నారు. కాశ్మీర్లో పర్యటకులను కిరాతకంగా చంపిన జిహాద్ పాక్ ప్రేరేపిత లస్కరే తోహిబా ఉగ్రవాదులను అంతమొందించాలని వారు అన్నారు. వాణిజ్య వ్యాపార పర్యటక రంగాలపై ఆంక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాన్య పౌరులపై ఉగ్రవాదులు దాడులు హేయమైన చర్య అని, ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో అలజడి సృష్టించడమే, పాక్ ప్రధాన ఉద్దేశం అని వారు అన్నారు. గాయపడిన కుటుంబాం సమక్షంలో ఉగ్రవాదులు శిక్ష అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఉగ్రవాదులు భయం పుట్టించేలా భారతం స్పందించాలని మరెప్పుడు భారత్ పై దాడి చేయాలన్న ఆలోచన కూడా వారి కలలోకి రాకుండా గట్టి జవాబు ఇచ్చినప్పుడే మృతుల ఆత్మకు శాంతి కలుగుతుందని వారి కుటుంబాలకు ఓదార్పు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఈ ఘటన ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు ఖండించాలని వారు తెలిపారు.



## పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### కుసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్



**కూసుమంచే, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి) :** జమ్మూకాశ్మీర్ లో పహ్లగావ్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి 27 మందిని హత్య చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు దాడి చేసి పర్యాటకులను హత్య చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఇలాంటి సంఘటనలు చాలా దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలను దేశం యావత్తు ఖండించాలని ఇది అత్యంత అమానుష చర్య అని ఆయన అన్నారు. మరణించిన మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పహల్గాం ఉగ్రదాడి పిరికి చర్య

### చేగోమ్మ గ్రామంలో శాంతి ర్యాలీ

**కూసుమంచి, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి) :** పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జమ్మూకాశ్మీర్లోని పహాల్గాం ప్రాంతంలో మంగళవారం పర్యాటకులపై అక్రమంగా కాల్పులు జరిపి అనేక మందిని గాయపర్చటమే కాకుండా 28 మంది భారతీయులను పొట్టనపెట్టుకొందని, ఈ దాడిని నిరసిస్తూ చేగొమ్మ గ్రామంలో ప్రజలు శాంతియుతంగా జాతీయజెండాలు చేతబట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ శుక్రవారం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు, గాయపడిన వారికీ అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి సమయంలోనే మనమంతా ఐక్యంగా వ్యవహరించాలని సూచించారు.ఈ ప్రదర్శనలో భారత మాతాకీ జై అని, దాడిని ప్రతీ ఒక్కరూ ఖండించాలని, దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని నినాదలు చేశారు. ఈ నినాదాలతో గ్రామం మొత్తం మార్మోగింది. ఈ దాడిలో మరణించిన వారికీ ఆత్మ శాంతి కలగాలని రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలోపోశం నాగార్జున, వున్న బాబు, బొల్లం వీరబాబు, తాటికొండ వినయ్, ఆత్మకూరి విరభద్రం, మహ్మద్ ఇబ్రహీం, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో కదం తొక్కిన జిల్లా ఉద్యోగులు




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్‌లికమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన బైక్ ర్యాలీలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు . పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలి, పిఆర్సి వెంటనే అమలు చేయాలి, ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని నినాదాలు చేస్తూ ఐడీఓసి నుండి టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉద్యోగ సదస్సులో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇయర్ మొదట్లోనే నెంబర్ స్టేట్మెంట్ పంపే ముందు ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను మినహాయించి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని, ఉద్యోగుల సంక్షేమం బాగుంటేనే ఉద్యోగులు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చురుగ్గా పాల్గొంటారని మారం జగదీశ్వర్ అన్నారు. జేఏసీ కార్యాచరణ అంచలంచెలుగా ప్రకటించడంలోనే ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు కల్పించాలని ఉద్దేశం ఉన్నదని అన్నారు. 30 రోజులు నిరంతరాయంగా పనిచేస్తున్న ఉద్యోగులు తమకు రావలసిన న్యాయబద్ధంగా రావలసిన జీతాన్నే అడుగుతున్నామని ఉద్యోగులు తమ సొంత డబ్బులు దాచుకున్న జిపిఎఫ్ లోన్ పెట్టుకుంటే రెండు సంవత్సరాల అయినా రావడంలేదని దీంతో ఉద్యోగ వర్గం తీవ్ర మనోవేదనకు గురవుతుందని జగదీశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రము కోసం కొట్లడిన ఉద్యోగులకి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశాక 5D.A.లు పెండింగ్ ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రము లో 2D.Aలకి మించి ఎప్పుడు పెండింగ్ లో లేవు ఉద్యోగుల లో 95% పేదరికములోనే ఉన్నారని జీతం మీదనే వాళ్ళు బ్రతుకుతున్నారని వాళ్ల సంక్షేమం కూడా ప్రభుత్వం పట్టించుకోవాలని మారం జగదీశ్వర్ కోరారు. ప్రభుత్వం వచ్చి 16 నెలలైనా ఇప్పటికీ మంత్రుల పేషీల్లో ఉద్యోగ సంఘ నాయకులని గుర్తించడం లేదని దీనిని బట్టి ఉద్యోగ సంఘాల పై ప్రభుత్వానికి ఎంత చిన్నచూపు ఉందో అర్థమవుతుందని మారం జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ డియర్‌నెస్ అలవెన్స్ చెల్లింపు, బకాయిలతో సహా 5డీఏల చెల్లింపు విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, ఉద్యోగ భద్రతపై స్పష్టమైన విధానం రూపొందించాలని, వివిధ శాఖల్లో చెల్లింపు బాకీలున్న పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం త్వరగా టీజీఈజేఏసీ తో సమావేశము ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. నెలకి 650 కోట్లు బకాయిలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ ఒక్క రూపాయి ఇవ్వలేదు ఏప్రిల్ మాసం నుండి సప్లిమెంటరీ బిల్స్ ఉండవు అన్నారు. అది అమలు కావడం లేదు. హెల్త్ కార్డులు మీద ఎన్ని సార్లు ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు, పైగా రీయింబర్స్మెంట్ until for the order ఇచ్చారు. ఈరోజు ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యోగ ర్యాలీ ఉద్యోగ సదస్సుకు హాజరైన ఉద్యోగుల స్పందన చూస్తే ఉద్యోగుల్లో ఎంత అసంతృప్తి ఉందో ప్రభుత్వం గమనించాలని క్రింద స్థాయి ఉద్యోగుల నుండి జేఏసీ నాయకత్వంపై విపరీతమైన ఒత్తిడి ఉందని ఏలూరి అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఈ అంశంపై వ్యక్తిగత శ్రద్ధ వహించి, ఉద్యోగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మే 4వ తేదీ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తామని ఏలూరి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ మన్నెబోయిన తిరుపతి, చావా రవి, శ్యామ్, శోభన్ నాయక్,నయీం పాషా, ఖమ్మం జిల్లా టిజిఇజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కో-చైర్మన్ లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ సెక్రటరీ పారుపల్లి నాగేశ్వరరావు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరి సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మామునూరి రాజేష్, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్,జిల్లా అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరస్వామి టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజిఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ఎంపీఓస్ అసోసియేషన్ మల్లెల రవీంద్ర ప్రసాద్, తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, ఎస్జీపిఏటీ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య,గోపి చంద్, పెన్షనర్స్ సంఘం ఎం.సుబ్బయ్య, డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బాబు రత్నాకర్, ఎస్.టి.ఎఫ్ జి .యాదగిరి, ఎస్టీయు దొడ్డ వరప్రసాదరావు, తెలంగాణ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సూరంపల్లి రాంబాబు, టీజీజెఎల్ఏ సెక్రటరీ ఎం తిరుపతిరావు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, ఎస్టిఎఫ్ జనరల్ సెక్రెటరీ ఎస్కే. మన్సూర్, టీజీవోస్ హౌస్ బిల్డింగు సొసైటీ అధ్యక్షులు పి.విజయ్ కుమార్,టి.జి.ఓ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషశ్రీ, శ్రీదేవి, టి.జి. పి.ఆర్.టి యు,దిగుమర్తి శిరీష, మట్ట శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, వెంకటరమణ, అంజమ్మ డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ బి .తిరుపతిరావు, ఎన్ రమేష్ ,గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎస్వీ ప్రసాద్ కే వేణుగోపాల్, ఐ.జి.ఎస్ రాజు, ఐ. కె. పి. జె. లక్ష్మణరావు, వెంకట రామారావు, అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ భవాని, పద్మ , రఘుపతి విజయ కుమారి మల్లేశ్వరి, నాగమణి, విజయలక్ష్మి,ఆశా వర్కర్స్ అసోసియేషన్ ఈ.కరుణ కే. రమణ పోలీస్ అసోసియేషన్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్‌లో అరుదైన వైద్య చికిత్స



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ డాక్టర్ విశ్వేశ్వరరావు బాల సుబ్రహ్మణ్యం ట ఎండీ , డిఎన్ బి , డిఎం పల్మోనాలజీ – గోల్డ్ మెడల్ , ఫెలోషిప్ ఇన్ స్లీప్ మెడిసిన్ గోల్డ్ మెడలిస్ట్ , ఫెలోషిప్ ఇన్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ మలేషియా ఊ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో సీనియర్ కన్సలెంట్ పరివాలిస్ట్ గా ఉన్నారని ఖమ్మం నుండి మూడు నెలల క్రితం వెంకట రాములు అనే పేషంట్ కడుపులో బాగా రక్తం వచ్చి సీరియస్ కండిషన్ లో రావడం జరిగిందని వెంటనే ప్రోపోస్కోప్ టెస్టింగ్ చేసామని ఇది చాలా అడ్వాన్స్ వ్యాలీబుల్ . ఈ ప్రోపోస్కోప్ టెస్టింగ్ కడుపులో ఎక్కువగా ఎక్కడ నుండి రక్తం వస్తుందో ఆ స్పాట్ ని ఐడెంటి చేస్తుంది . అలా గుర్తించడం వల్ల రక్తం ఎక్కువ రాకుండా కంట్రోల్ చేయవచ్చు . ఇది చాలా అడ్వాన్స్ . కంట్రోల్ చేసిన తర్వాతకి రక్త పరీక్షలు చెయ్యగా ఆటో యూమీ నుండి రక్తం వచ్చిందని తెలిసింది . కోటిలో ఒకరికి అలా వస్తదని అన్నారు . దీనిని శరీరం ఐడెంటి చేయలేదు . చాలామంది దగ్గు వచ్చినప్పుడు నోట్లో నుండి రక్తం వస్తే అది క్యాన్సర్ , లంగ్స్ ప్రాబ్లం , టీబి అని అనుకుంటారు . కానీ ఇది అలాంటిది కాదు . సహజంగా మెజార్టీ పేషంట్ ఆక్షన్ శాతం తగ్గి మెంతిలేటర్ పై ఉంటాడు . ప్రజెంట్ మా దగ్గరకు వచ్చిన పేషెంటు కు రక్తం రావడం తగ్గిందని కండిషన్ బాగానే ఉందని అబ్జర్వేషన్ లో ఉంచామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ కార్పొరేట్ రిలేషన్షిప్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీధర్ రావు , మేనేజ్మెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు .

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి :** పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు భాష బోయిన వీరన్న తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన విగ్రహం కాకుండా, బిఆర్ఎస్ హయంలో తెలంగాణ ప్రభుత్వంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని బచ్చోడు గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి, కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని కందాల ఉపేందర్ రెడ్డి ఆవిష్కరించనున్నట్టు వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## భారత్ సమ్మిట్ - 2025లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక హైదరాబాదులోని హైటెక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ), నోవాటెల్ వేదికగా శుక్రవారం పెట్టుబడులు, న్యాయం, ప్రపంచ శాంతి, అహింస అనే మహత్తర లక్ష్యాలతో ప్రతిష్టాత్మక భారత్ సమ్మిట్ %-% 2025 ఘనంగా ప్రారంభమైనది. ఈ అంతర్జాతీయ సదస్సుకు 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ సమ్మిట్‌కు విచ్చేసిన వివిధ దేశాల ప్రతినిధులకు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అపూర్వ స్వాగతం పలకడం జరిగింది. ఫ్రాటర్నిటీ హాల్లో కొత్త బహుపక్షవాదం (Shaping New Multilateralism) చర్చవేదికకు మాజీ కేంద్ర మంత్రివర్యులు యం. యం. పల్లంరాజు మెంటర్ గా వ్యవహరించారు. ఈ చర్చలో ముఖ్యంగా అమెరికా, జపాన్, హంగేరి, కెమెరాన్, నెదర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ చర్చ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు హోస్ట్ గా వ్యవహరించారు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి వందన సమర్పణ చేశారు. ఈ చర్చ కార్యక్రమానికి వివిధ దేశాల నుండి 100 మంది పైగా ప్రతినిధులు మరియు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

